# మాగంటి సునీతను గెలిపించండి..

### - ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

ఏ ఎం న్యూస్ ఓయూ:
వెంగళరావు నగర్ డివిజన్(జూబ్లీహిల్స్ నియోజకవర్గం) కార్పొరేటర్ దేదీప్య విజయ్ రావు ఆధ్వర్యంలో బూత్ లెవెల్ లీడర్స్ పాల్గొన్న బూత్ సాయి సమావేశం( వెంగల్ రావు నగర్ డివిజన్ కి సంబంధించిన) రతన్ దీప్ సూపర్ మార్కెట్ పైన ఉన్న బ్లాంకెట్ హాల్లో శుక్రవారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే, ఇంచార్జ్ దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు వీరితో పాటు జూబ్లీహిల్స్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని మాగంటి సునీత పాల్గొన్నారు బూత్ స్థాయి (డివిజన్ సాయి) నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వి. విష్ణువర్ధన్ రెడ్డి, మైనారిటీ నేతలు, శ్రీ పాద రావు (ఎల్ బి నగర్),బిఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ సీని యర్ నాయకులు, దివంగత మాగంటి గోపీనాథ్ అన్న మాగంటి వజ్రనాథ్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ 58 వేల కొత్త ఓటర్లు వచ్చారని మనకున్న ఓట్ బ్యాంక్ ను బట్టి మన కున్న క్యాడర్ ను బట్టి డివిజన్ స్థాయిలో కృషిచేసి పోలింగ్ బూత్ కి ఓటర్లను అధిక సంఖ్యలో తీసుకొని



రావాలని,వచ్చే మెజారిటీతో పాటు నూతనంగా (కొత్తగా 58 వేల ఓట్లలో) నమోదైన ఓటర్లలో పదివేల ఓట్లు వచ్చే విధంగా మీరు కృషి చేయాలని కార్యకర్తలకు పోలింగ్ బూత్ ఏజెంట్లకు దిశా నిర్దేశం చేశారు మీరు చేసే పని వార్ రూమ్ కి వెళ్తుందని, వార్ రూమ్ ముఖ్య నాయకులు కేటీఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్,పద్మారావు, లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని వార్ రూమ్‌లో చర్చిస్తారని అన్నారు ఈ నెల 15( అక్టోబర్ 2025)వ తారీకు వేద పండితులు నిర్ణయించిన సమయం ప్రకారం మాగంటి సునీత నామినేషన్ వేసే కార్యక్రమం ఉంటుందని అన్నారు నామినేషన్ తోనే గెలుపు ఖాయం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు మాగంటి వజ్రనాథ్ మాట్లాడుతూ మీరు ఎవరికీ భయపడద్దని,అధైర్య పడవద్దు, టిఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని అని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు యాదవ్( అంజన్న), యువకులలో మంచి క్రేజ్ ఉన్న సీనియర్ నాయకులు బంటి యాదవ్, మహిళా నాయకురాలు కట్టా లక్ష్మి ( అడ్వైజర్), పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని పేరులోనే విజయాన్ని పెట్టుకున్న విజయ్ సమర్థవంతంగా నిర్వహించి తన వంతు పాత్ర పోషించారు.



# దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :





పవిత్రమైన దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలుగా వెలుగొందుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. వెంకటేశ్వర నగర్‌లో గల శ్రీ అభయాంజనేయ స్వామి సమేత శ్రీ కోదండరామాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శుక్రవారం దేవాలయాన్ని దర్శించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణా లను చేపట్టడం బృహత్కర కార్యక్రమం అన్నారు. శ్రీ కోదండ రామ స్వామి ఆలయ నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కె. పి. రాములు సాగర్, గౌరవాధ్యక్షులు వెంకట్ స్వామి సాగర్ అధ్యక్షుడు జె. సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శి చింతకాయల హనుమంతరావు (అనిల్), కోశాధికారి, కె. లక్ష్మణ్,. జి.సంజీవరెడ్డి, కె. పి. రామ్ సాగర్, వేముల ఆంజనేయులు జి. యన్. రెడ్డి, వై. హరినాథ్, ఆర్. కె. దయాసాగర్, ఎన్. గంగాధర్ సాగర్, చంద్రమోహన్ సాగర్, శివసాగర్, శ్రీనివాస్ సాగర్, కిషోర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ శివాలయంలో దత్తాత్రేయ హెూమం...

### ప్రత్యేక పూజలు చేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్లోనీ శివాలయంలో శుక్రవారం దత్తాత్రేయ హెూమం ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు నరసింహ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వ హించి హెూమ క్రతువులో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మహాదేవుడు, దత్తాత్రేయ కృపతో ప్రజలందరూ బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య, వరహాల స్వామి, మధురి రామ్, అరుణ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.





# మనస్సు కోటను జయించేదెలా?

### - ఖాజీ ముహమ్మద్ ఇస్మాయిల్ నిజామి వైస్ ప్రెసిడెంట్ జమాత్ ఇ ఇస్లామీ హింద్ టెహ్రీస్ కౌన్సలర్ హింద్ మజ్దూర్ సభ HMS-జాతీయ కార్యదర్శి

గోదావరిఖనిలోని అల్లూరు మస్జిద్ ఈ ఖుబాలో జుమా ప్రసంగంలో మాట్లాడాడుతు ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ,
రీర గాయాలకు వైద్యం దొరుకుతుంది. కానీ, రె మనసుకు అయిన గాయాలకు చికిత్స ఎక్కడ దొరుకుతుంది? బయటి ప్రపంచంతో పోరాటం కంటే, మన లోపల జరిగే అంతర్యుద్ధమే (Inner Conflict) అత్యంత భయంకరమైనది. ఈ యుద్ధంలో గెలుపు ఓటములు మన ఆత్మ (నఫ్స్) చేతులలో ఉంటాయి. తరచుగా తెలియని మూడు శక్తుల మధ్య జరిగే ఈ పోరాటంలో, మన మనస్సు అనే కోట శాంతి వైపు పయనిస్తుందా. లేక నిస్సత్తువలో కూరుకుపోతుండా అనేది నిర్ణయించబడుతుంది. మీమన స్సులో నివసించే ఆ నఫ్స్ అనే యువరాజు, తన కోటను ఎలా కాపాడుకోవడానికి పోరాడాడో తెలుసుకుందాం. మీరు సిద్ధంగా ఉన్నారా? మీ మనస్సే మీ ఆశ్రయం. దాని గోడలు కూలిపోకుండా ఎలా కాపాడుకోవాలో చూద్దాం.

శక్తివంతమైన కోట ఒకానొకప్పుడు, హృదయం అనే పట్టణానికి, మనస్సు అనే శక్తివంతమైన కోట ఉండేది. ఈ కోట లోపల ఆత్మ (సఫ్స్) అనే యువరాజు నివసిస్తూ ఉండేవాడు. ఆ యువరాజు ఆత్మకు మూడు ప్రధాన సేవకులు ఉండేవారు. అమ్మార (నిరాశావాది). ఈ సేవకుడు ఎప్పుడూ చీకటి దుస్తులు ధరించి ఉండేవాడు. అతను కోట గోడ వైపు చూస్తూ, 'ప్రపంచం ప్రమాదకరమైనది! మనం ఎప్పుడూ ఓడిపోతాం! ఏ ప్రయత్నం చేసినా వ్యర్థమే!' అని యువ రాజుతో నిత్యం అబద్ధాలు మాత్రమే చెబుతుండేవాడు. ఇతను చెప్పే మాటలు కోట ద్వారాలను మూసివేసి, లోపల ఉన్న ఆనందాన్ని బంధించేవి. లవ్వామా (మేధావి), ఈ సేవకుడు ఎప్పుడూ తన తప్పుల గురించి ఆలోచిస్తూ, 'యువరాజా, మన గోడలకు పగుళ్లు వచ్చాయి! మనం గతంలో చేసిన తప్పుల వల్లనే ఇదంతా జరిగింది!' అని పశ్చాత్తాపంతో మాట్లాడేవాడు. ఇతని మాటలలో నిజం ఉంది. కానీ అది యువరాజుకు భయాన్ని కూడా కలిగిం చేది.' ముత్మైన్నా' (శాంతిదూత), ఈ సేవకుడు మాత్రం స్వచ్ఛమైన తెల్లటి వస్త్రాలు ధరించి ఉండేవాడు. ఎప్పుడూ నవ్వుతూ, 'యువరాజా, నిజమే! మన చుట్టూ పోరాటం ఉంది. కానీ, మనం విశ్వాసం (ఈమాన్) అనే



కవచాన్ని ధరిస్తే, ఏ శత్రువూ మనలను ఓడించలేడు. గతాన్ని చూసి భయపడకు, భవిష్యత్తు గురించి ఆందోళన చెందకు. వర్తమానంలో దైవంపై నమ్మకంతో జీవించు' అని ప్రోత్సహించేవాడు. ఆత్మ మాటలు విని నిస్సత్తువగా చాలా కాలం పాటు, యువరాజు ఆత్మ మాటలు విని నిస్సత్తువగా ఉండిపోయాడు. కోట చీకటిగా, నిశ్శబ్దంగా మారింది. అప్పుడే, యువరాజు ఖురాన్ పుస్తకాన్ని చదవడం మొదలుపెట్టాడు. ఆ పుస్తకం అతనికి ఒక WORLD MENTAL HEALTH DAY.. సత్యాన్ని బోధించింది: "యువరాజా, అమ్మార అనేది నీకు నిజమైన సేవకుడు కాదు, అది నీ కోటను నాశనం చేయాలనుకునే ఒక పాత అలవాటు మాత్రమే! లవ్వామా మాట విను, కానీ దానిని 'ముత్మైన్నా ' మార్గంలో నడిపించు' యువరాజు మేల్కొన్నాడు. అమ్మారాకు దూరంగా ఉండటం మొదలెట్టాడు. లవ్వామా చెప్పిన తప్పులను అంగీకరించి, వాటిని సరిదిద్దడానికి ప్రయ త్నించాడు. అతను తన కోట సంఘం కుటుంబం అనే బలమైన గోడలను పిలిపించి, మద్దతు కోరాడు. చివరికి, యువ రాజు ఆత్మ తన మూడవ సేవకుడైన 'ముత్మ ఇన్నా 'మార్గాన్ని అనుసరించాడు. కోట తలుపులు తెరుచుకున్నాయి. శాంతి, ధైర్యం, విశ్వాసం అనే కాంతి పట్టణం అంతా నిండిపోయింది. ఆ రోజు నుండి. యువరాజు ఏ పోరాటానికైనా సిద్ధంగా ఉండేవాడు. ఎందుకంటే అతను తన మనస్సు అనే కోటను కాపాడుకోవడం నేర్చుకున్నాడు. (ముగింపు) ఈ కథ మనలో ప్రతి ఒక్కరిదీ! మన మనస్సు కోటపై విజయం సాధించడానికి, నిరాశను పక్కన పెట్టి, సత్యాన్ని అంగీకరించి, చివరకు శాంతి, విశ్వాసం అనే మార్గాన్ని ఎంచుకోవాలని వారు కోరారు.

## వెలిమలకు బస్సు సౌకర్యాన్ని కల్పించండి

### మేనేజర్‌కి వినతి పత్రం సమర్పించిన కె. వై. మంజుల

ఏ ఎం న్యూస్ ఓయూ:



సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండు పడకల సముదాయం ఫేస్ 1( కెసిఆర్ నగర్ ) మూడవ బ్లాక్ లో( 6 వ ఫ్లోర్ )నివాసముండే కె. వై.మంజుల శుక్రవారం హెచ్.సి.యు..డిపో మేనేజర్ శ్రీనాథ్ ని కలిసి లింగంపల్లి నుండి( రెండు పడకల సముదాయం ఫేస్ 1 మీదుగా) వెలిమల కు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం సమర్పించారు ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ నూతన ఎండి నాగిరెడ్డి కీ ఈ వినతి పత్రం చేరే విధంగా చేయాలని ఏ.ఎం. న్యూస్ రిపోర్టర్ ని కోరారు రెండు పడగల సముదాయం ఫేస్ 1 అందరి తరపున ఈ వినతి పత్రం ని సమర్పించానని అన్నారు అక్కడ, ( వెలిమల )స్కూల్ కి వెళ్లే వాళ్లకి ఇబ్బంది అవుతుంది అని సమస్యను డిపో మేనేజర్ కు వివరించి వినతి పత్రం సమర్పించాను అని అన్నారు వినతి పత్రం అందుకున్న మేనేజర్ సానుకూలంగా స్పందించారు.

## సుమన్ ఠాకూర్ ఆధ్వర్యంలో వి. నవీన్ యాదవ్‌కు అభినందనలు తెలిపిన శ్రీకృష్ణనగర్ కాంగ్రెస్ పార్టీ మహిళలు

ఏ ఎం న్యూస్ ఓయూ:



శుక్రవారం రాత్రి యూసుఫ్‌గూడా డివిజన్ (జూబ్లీహిల్స్ నియోజకవర్గం) కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సుమన్ ఠాకూర్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణనగర్‌కి సంబంధించిన మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలుతో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి.నవీన్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా సుమన్‌ఠాకూర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించే దిశగా మా అడుగులు ఉంటాయని అన్నారు.

## వి.నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేసిన శ్రీనివాస్ యాదవ్‌తో పాటు నారికల నరేష్..

ఏ ఎం న్యూస్ ఓయూ:



వచ్చేనెల( నవంబర్,) 11 వ తారీకు జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వి నవీన్ యాదవ్ ను గెలిపించాలని సోమాజిగూడ డివిజన్లో శుక్రవారం రాత్రి ఇంటింటికీ ప్రచారం చేస్తున్న సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత భర్త శ్రీనివాస్ యాదవ్, సోమాజిగూడ డివిజన్ అధ్యక్షులు నారికల నరేష్, తో పాటు యూత్ లో మంచి క్రేజ్ ఉన్న యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు, పాల్గొన్నారు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జయరాం, విజయ్ యాదవ్ హరికృష్ణ శీనన్న పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కార్పొరేటర్ వనం సంగీత సూచన మేరకు డివిజన్లో ప్రతి ప్రతి బస్తీలో ఇంటింటికి వెళ్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నానని అన్నారు నారికేల నరేష్ మాట్లాడుతూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని స్థానికులను ముఖ్యంగా మహిళల ను కోరారు.

## వీధిలైట్లు ఏర్పాటు చేయండి అని అధికారులను కోరుతున్న రెండు పడకల సముదాయం ఫేస్ 1 వాసులు

ఎ ఎం న్యూస్, పటాన్ చెరు:



పైన ఫోటోలో ఉన్న పరిస్థితి రెండు పడకాల సముదాయం ఫేస్ 1( కె సి ఆర్ నగర్ 1) ముందు నుండి అటువైపు ఉస్మాన్ నగర్,ఇటువైపు కొల్లూరు విలేజి ముందు ఉన్న రోడ్డు. ఈ రోడ్లో రాత్రిపూట రావడానికి అక్కడ వీధిలైట్లు లేకపోవడం వల్ల భయపడుతున్న పరిస్థితి. ఆటోలు,ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాలు తిరుగుతున్న రోడ్డు ఇది ఈ సమస్యని గత కొన్ని రోజుల కిందట సంగారెడ్డి కలెక్టర్ ప్రవీణ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్న సమావేశంలో వివరించడం జరిగింది . సంబంధిత అధికారులకు వివరించడం జరిగింది . ఇది ఎక్కడో కాదండి సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్ నగర్ నుండి కొల్లూరు కు వెళ్లే మెయిన్ రోడ్డు. మన మెయిన్ రోడ్డు పరిస్థితి ఎలా ఉందంటే రాత్రిపూట మెయిన్ రోడ్డు పైన వీధి (స్ట్రీట్) లైట్స్ లేవు. నైట్ బైక్ పైన వస్తుంటే ఎదుట ఏదైనా హెవీ వెహికల్ వస్తే దాన్ని లైట్ ఫోకస్ వల్ల బైక్ పైన వచ్చే వాళ్ళకి లైట్ ఫోకస్ ఏమీ కనబడదు రోడ్డు మొత్తం చీకటి మయం అవుతుంది కొంచెం దీని గురించి ఆలోచించి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు రెండు పడకల సముదాయం ఫేస్ 1 ( కెసిఆర్ నగర్ 1 ) వాసులు.

